భూగర్భ జలాల్లేక ఎండుతున్న పంటలు

● పశువులు, జీవాలను మేపుతున్న రైతులు

బచ్చన్నపేట: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటడంతో నీరందక అన్నదాతల వరి పొలాలు ఎండిపోతున్నాయి. ఈ సంవత్సరం మండలంలోని 18 రెవెన్యూ గ్రామాల్లో 19వేల ఎకరాల వరి పంటను రైతులు సాగు చేశారు. నాటు వేసే సమయంలో కూలీల కొరత ఉండడంతో ఒక్కో కూలీకి రూ.500 నుంచి రూ.600 చెల్లించి వరి నాట్లు వేయించారు. ఇక్కడ కూలీలు లభించక పోవడంతో బీహార్ కూలీలు , యంత్రాలతో నాట్లు వేయించారు. నాటు వేసిన కొద్ది రోజుల్లోనే వరి పంటలను మొగి పురుగు ఆశించడంతో వేల రూపాయలు ఖర్చు చేసి మందులను పిచికారీ చేసి సస్యరక్షణ చర్యలు చేపట్టారు. నాటు వేసిన వరి పంటలు కోలుకునే దశలోనే భూగర్భ జలాలు అడుగంటి బోర్లు నీరు తక్కువగా పోస్తుండడంతో పంటలు ఎండిపోతున్నాయి. బచ్చన్నపేట మండల కేంద్రంలో వరి పంటలు ఎండిపోగా కొందరు రైతులు జీవాలను మేపుతున్నారు. గతేడాది గోదావరి జలాలతో వరి పంటలకు కొంత ఉపశమనం లభించగా ఈ సంవత్సరం సాగునీరు రాక పోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. ఇప్పటికైనా గోదావరి జలాలను అందించాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున వరి పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


ఇటుకాలపల్లిలో ఎండిపోయిన వరి పొలంలో మేస్తున్న పశువులు


బచ్చన్నపేటలో ఎండిన వరి పొలంలో జీవాలను మేపుతున్న రైతు

మూడెకరాలు ఎండిపోయింది..



గ్రామంలో నాకు ఉన్న పొలంలో 12 ఎకరాల్లో వరి పంటను సాగు చేశాను. ఇటీవల భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్లు నీరు తక్కువగా పోస్తున్నాయి. దీంతో మూడెకరాల వరిపొలం ఎండిపోయింది. గోదావరి జలాలు రాకపోతే మరింత ఎండిపోయే ప్రమాదం ఉంది. ఎండిపోయిన వరి పొలాన్ని జీవాలు మేయడానికి విక్రయించాను. అధికారులు, నాయకులు పట్టించుకొని గోదావరి జలాలను విడుదల చేయించి అన్నదాతలను ఆదుకోవాలి.

\- ఉమ్మెంతల మల్లారెడ్డి, రైతు, కొన్నె

మహా అన్నదానం


జనగామ రూరల్: అన్నదానంలో పాల్గొన్న ప్రజలు

జనగామ రూరల్: వాసవి కన్యకా పరమేశ్వరీ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం అమావాస్య సందర్భంగా పట్టణంలోని వాస్తు గణపతి వద్ద మహా అన్నదానం చేశారు. ప్రతి అమావాస్య రోజున అన్నదానం చేస్తున్నట్లు సేవా సమితి నిర్వాహకుడు తడకమర్తి నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా 350 మందికి అన్నదానంతో పాటు టవల్స్ అందజేశారు. ఈ కార్యక్రమలో రాముని శివుడు, నవీన్‌కుమార్, శివరామకృష్ణ, చంద్రశేఖర్, గట్టు శ్రీనివాస్, రవీందర్, సాయినాథ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో..

బచ్చన్నపేట: మండలంలోని కేసిరెడ్డిపల్లిలోని శివాలయం వద్ద ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తుడు, దాత నాంపల్లి సోమాచారి ఆయన తల్లి మల్లికాంబ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు చండీశ్వర్, గ్రామస్తులు కాపర్తి హరిప్రసాద, గాలి తిరుపతి, మల్లవరం ఎల్లారెడ్డి, చెంద్రమౌళి, భాస్కర్ హరే రామ భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

కడియం చిత్రపటానికి క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న రైతులు

లింగాలఘణపురం: మండలంలోని నాగారానికి చెందిన రైతులు ఆదివారం రాత్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎండుతున్న యాసంగి పంటలకు అశ్వరావుపల్లి రిజర్వాయర్ నుంచి కాల్వల ద్వారా పంట పొలాలకు నీరు రావడంతో రైతులు ఆనందోత్సవాలతో ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం చేపట్టారు. ఎమ్మెల్యే శ్రీహరి చొరవతోనే కాల్వల్లో నీరు వస్తుందని, నెల్లుట్ల చెరువు వద్ద కట్టకు మట్టి కొట్టేందుకు తనవంతుగా ఆర్థికసాయం చేశాడని, అధికారులతో చర్చించి నీరు వచ్చేవిధంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మదార్, నాయకులు కొడె అంజనేయులు, నాగరాజు, సత్యనారాయణరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మహిళల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం


చీరలు పంపిణీ చేస్తున్న కృష్ణమూర్తి

దేవరుప్పుల: మహిళల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, పీఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దతండా, లకావత్‌తండా(ఎం),లక్ష్మణ్‌తండాలో హనుమాడ్ల ఝాన్సీ, రాజేందర్‌రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో ఇంటింటా మహిళలకు చీరలను పంపిణీ చేశారు. సీనియర్ నాయకుడు పెండ్లి సోమిరెడ్డి, కాంగ్రెస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు సజ్జన్‌నాయక్, సుధాకర్, రాజేందర్, నర్సింహ, భాస్కర్, మాజీ సర్పంచ్ వీరేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు భాగ్య, దంజు, యాకు, జగన్, తిరుపతి, మీట్యా, రఫథీర్, ,వీరన్న, ప్రవీణ్, సోమన్న, రవి పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల ఇన్‌చార్జ్‌గా బాల్‌రెడ్డి



బచ్చన్నపేట: కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌చార్జ్‌గా మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన నూకల బాల్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. అదే విధంగా పలు గ్రామాల అధ్యక్షులుగా పాకాల కర్ణాకర్ (ఆలింపూర్), కోడూరి మహాత్మాచారి (బచ్చన్నపేటటౌన్) ఇప్ప శ్రీధర్‌రెడ్డి(బండనాగారం) బాలగోని కనుకయ్య(బసిరెడ్డిపల్లి) బోదాసు స్వామి (భోనకొల్లూర్), నిమ్మ కర్ణాకర్‌రెడ్డి (చిన్నరామన్‌చర్ల), రొండ్ల శ్రీనివాస్‌రెడ్డి (దబ్బగుంటపల్లి), నర్సింహులు (గంగాపూర్), ఘనపురం నాగేష్ (గోపాల్‌నగర్), కిష్టయ్య (ఇటుకాలపల్లి), పుట్ట నర్సింహులు (కట్కూర్), బాల్నె రమేష్ (కేసిరెడ్డిపల్లి), మల్లం శ్రీనివాస్ (కొడవటూర్), సిద్దిరాములు(కొన్నె), చిలుక ప్రవీణ్(లక్ష్మాపూర్), అన్నెబోయిన సత్తయ్య (లింగంపల్లి), గజ్జి సత్తయ్య (మన్‌సాన్‌పల్లి), కుక్కల రాములు (నాగిరెడ్డిపల్లి), బోడపట్ల అయిలయ్య (నక్కవానిగూడెం), పరిదె శ్రీనివాస్ (నారాయణపురం), చల్ల సంతోష్‌రెడ్డి (పడమటికేశ్వాపూర్), అక్కరెడ్డి శ్రీధర్ (పోచన్నపేట), నర్మెట ఆంజనేయులు (రామచంద్రాపూర్), బత్తిని వెంకటేష్ (సాల్వాపూర్), దాసరి శ్రీనివాస్‌రెడ్డి (తమ్మడపల్లి), వంగ సురేందర్‌రెడ్డి (వీఎస్ఆర్ నగర్)ల పేర్లను ప్రకటించారు. బాల్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


రఘునాథపల్లి: సమ్మేళనంలో పూర్వవిద్యార్థులు


స్టేషన్‌ఘన్‌పూర్: సమ్మేళనంలో ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు

రఘునాథపల్లి: జిల్లాలోని పలు మండలాలకు చెందిన స్టూడెంట్ మెనేజ్మెంట్ హాస్టల్ పూర్వ విద్యార్థులు మండల కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. రెండున్నర దశాబ్దాల తర్వాత వివిధ రంగాల్లో స్థిరపడిన నాటి స్నేహితులు ఒకే వేదికపై కలుసుకొని నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ సంబరాల్లో తేలియాడారు. ఈ సందర్భంగా సామాజిక ఉద్యమ కారిణి సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో పూర్వ విద్యార్థి, మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేష్ మాట్లాడుతూ అంటరానితనం, బాల్య వివాహాలు, మహిళలకు విద్య, పురుషులతో సమానంగా హక్కుల కోసం పోరాడిన సావిత్రిబాయిపూలే మార్గదర్శిగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జేరిపోతుల సుధాకర్, రడపాక ఆదాం, కోతి విజయ్, గద్దల కిషోర్, కంతి సిద్దిరాములు, జేరిపోతుల రాజశేఖర్, మల్లేష్, నరేందర్, మొగిలి, కేశవ కృష్ణ, మనోజ్ పాల్గొన్నారు.

తాటికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 15 ఏళ్ల క్రితం కలిసి పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. 2008–09 విద్యాసంవత్సరంలో పాఠశాలలో ఎస్ఎస్‌సీ చదివిన పూర్వ విద్యార్థులు అదే పాఠశాల వేదికగా కలుసుకున్నారు. తాము చిన్ననాడు చదువుకున్న పాఠశాల పరిసరాలను చూసి మురిసిపోయారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి సంతోషించారు.

మత్స్య సొసైటీలకు నగదు బదిలీ చేయండి


మాట్లాడుతున్న రమేష్

స్టేషన్‌ఘన్‌పూర్: రానున్న వర్షాకాల సీజన్‌లో మత్స్యకారులకు ఉచిత చేపపిల్లల బదులు మత్స్యసొసైటీలకు నగదు బదిలీ చేయాలని మత్స్యకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేష్ డిమాండ్ చేశారు. డివిజన్‌కేంద్రంలో ఆదివారం జరిగిన మత్స్యకారుల మండలస్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ఉచిత చేపపిల్లల పథకంతో మత్స్యకారులకు నష్టం జరుగుతుందన్నారు. ఉచిత చేపపిల్లల పంపిణీకి బదులు సొసైటీలకు నగదు బదిలీ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాలను మత్స్యకార్మికులకు వర్తింప చేయాలని, గృహలక్ష్మి పథకం ద్వారా అర్హులైన మత్స్యకారులకు ఇందిరమ్మ ఇళ్లు అందించాలని, జిల్లా కేంద్రంలో మత్స్యభవన్‌ను ఏర్పాటు చేయాలని, ప్రతీ మండల కేంద్రంలో ఆధునిక చేపల మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. మత్స్యకారుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణ కోసం జిల్లా కేంద్రంలోని విజయ ఫంక్షన్‌హాల్‌లో నేడు మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు వడపల్లి రాజు, నాయకులు చొప్పరి బిక్షపతి, గోనెల వెంకన్న, నాయిని రామస్వామి, కిషన్, వెంకటేష్ పాల్గొన్నారు.

‘డీసీసీబీ వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలి’


మాట్లాడుతున్న రామోజీ

కొడకండ్ల: మాజీ మంత్రి దయాకర్‌రావు భిక్షతో లభించిన డీసీసీబీ వైస్ చైర్మన్ పదవికి కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి రాజీనామా చేయాలని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సిందె రామోజీ డిమాండ్ చేశారు. ఆదివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రూ.100 కోట్లతో చెన్నూరు రిజర్వాయర్ పనులు చేయడంతో పాటు సాధారణ కార్యకర్తగా ఉండి కాంట్రాక్ట్ పనులు చేసుకొనే వెంకటేశ్వర్‌రెడ్డిని డీసీసీబీ వైస్ చైర్మన్‌గా దయాకర్‌రావు చేశాడని, పార్టీ, ప్రభుత్వం పోయి కార్యకర్తలకు అండగా నిలువాల్సిన వ్యక్తి పదవి, పనుల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరడం సిగ్గు చేటన్నారు. ఇలాంటి మోసపూరితమైన వారిని చేర్చుకొంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

గుర్తింపు కార్డులు కలిగి ఉండాలి


గుర్తింపు కార్డులు అందజేస్తున్న రహీంపాషా

స్టేషన్‌ఘన్‌పూర్: బ్యాండు కళాకారులు ప్రభుత్వం అందించే గుర్తింపుకార్డులు కలిగి ఉండాలని బ్యాండ్ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ.రహీం పాషా అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బ్యాండ్ కళాకారులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులను ఆదివారం అందజేశారు. ఈ మేరకు సముద్రాల గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. జిల్లాలో 800 మంది కళాకారులు ఉండగా మొదటి విడతగా 250 మందికి ప్రభుత్వం నుంచి వచ్చిన గుర్తింపు కార్డులు అందజేసినట్లు తెలిపారు. బ్యాండ్ కళాకారులను గుర్తించి కార్డులు ఇవ్వడం హర్షణీయమన్నారు. కార్డులు ఉన్నవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఉంటుందని, అర్హులైన కళాకారులందరూ గుర్తింపు కార్డులు తీసుకోవాలని ఆయన సూచించారు. చట్ల సుధాకర్, అబ్బల్‌విజయ, పరుశరాములు, అన్నెపు రాజు, గౌస్, సాయిలు, ఖాదర్, రఫి, ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలేకు ఘన నివాళి


నివాళులర్పిస్తున్న నాయకులు

పాలకుర్తి: మండల కేంద్రంలో సామాజిక ఉద్యమ కారిణి సావిత్రీబాయి పూలే వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా మొట్ట మొదటగా బాలికల పాఠశాలలను ఏర్పాటు చేసి వారికి విద్యాను అందించిన గొప్ప నాయకురాలు సావిత్రీబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పులి గణేష్, సలేంద్ర శ్రీనివాస్, మార్గం సాయి సందీప్‌తేజ, గూడూరు లెనిన్, జమాలుద్దీన్, ఇమ్మడి వీరన్న, మాడరాజు యాకయ్య, రాంమోహన్‌చారి, రాపాక రాము తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

శివాలయ కమిటీ చైర్మన్‌గా రత్నాకర్‌రెడ్డి



స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండ శివాలయం నూతన కమిటీ చైర్మన్‌గా గ్రామానికి చెందిన బేతి రత్నాకర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర ఆదేశాల మేరకు పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎడమ కట్టమల్లు ఆధ్వర్యంలో శివాలయం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా బేతి రత్నాకర్‌రెడ్డి, డైరెక్టర్లుగా వనమాల వేదాలు, పానుగంటి భాస్కర్, కుసుమ రవి, రామోజు కనకాచారి, కొంచెం శ్రీనివాస్ ఎన్నికయ్యారు. పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మార్క శ్రీనివాస్, మహేందర్ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

జనగామ రూరల్: మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా నచ్చిన రంగాల్లో రాణించి ఆర్థికంగా ఎదగాలని వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మాదం శెట్టి వరూధిని అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని బాణాపురం ఆంజనేయ స్వామి దేవాలయంలో మహిళలకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి సత్కరించారు. కార్యదర్శి అనుజ, కోశాధికారి నాగమణి, ప్రమోద్‌కుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భజన మండలికి ప్రశంసలు

రఘునాథపల్లి: మండలంలోని ఫతేషాపూర్ భజన మండలి భద్రాచలంలో సీతారామచంద్రస్వామిని నిర్విరామంగా రెండ్రోజుల పాటు భక్తిశ్రద్ధలతో రామనామ సంకీర్తనం, బజనలు, కోలాటాలు చేసి ప్రధాన అర్చకులచే ప్రశంసలు అందుకున్నారు. గ్రామానికి చెందిన అభయాంజనేయస్వామి ఆధ్యాత్మిక సేవా బృందం ఆధ్యాత్మిక కార్యక్రమాలు పూర్తి చేసుకొని ఆదివారం స్వగ్రామానికి చేరుకున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

చిల్పూరు: మండలంలో విజయ డెయిరీకి పాలు పోస్తున్న పాల ఉత్పత్తి దారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డెయిరీ మండల సొసైటీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సాదం రమేష్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం మండల పాల ఉత్పత్తి దారుల సొసైటీ అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ముందుగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. అధ్యక్షుడిగా సాదం రమేష్ (కృష్ణాజీగూడెం), ఉపాధ్యక్షుడిగా వడ్లూరి వెంకటాద్రి, కార్యదర్శిగా కాసాని నాగరాజు కమిటీ సభ్యులుగా లకావత్ శ్రీనివాస్, పులి సంపత్, బర్మ రవి, భూక్య శ్రీనివాస్, నిమ్మ సౌజన్య ఎన్నికయ్యారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బచ్చన్నపేట: ఆలింపూర్ గ్రామంలోని సబ్ స్టేషన్ పరిధిలో గల ఆలింపూర్, వంగ సుదర్శన్‌రెడ్డినగర్, దుర్గమ్మ గుడి ప్రాంతంలో ఇళ్లకు, వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరాలో నేడు (సోమవారం) అంతరాయం ఏర్పడుతుందని బచ్చన్నపేట ఏఈ రాజీకుమార్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆలింపూర్ సబ్‌స్టేషన్‌లో లోడ్‌కు అనుకూలంగా మరో అదనపు 5.0 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తున్నందున ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు చెప్పారు. రైతులు, ప్రజలు సహకరించాలని కోరారు.

ఆర్థికసాయం



చిల్పూరు: ఇంటర్మీడియట్ ఫీజు చెల్లించేందుకు ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థికి నేనున్నానంటూ ముందుకు వచ్చింది కడియం ఫౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ కడియం కావ్య. మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన ఎడ్ల ప్రవళిక ఇంటర్మీడియట్ పూర్తి చేయాలనే కోరిక ఉన్నా ఫీజు చెల్లించ లేక ఇబ్బంది పడుతోంది. విషయం తెలుసుకున్న కావ్య విద్యార్థినికి ఫీజు చెల్లించేందకు రూ.10 వేల నగదును అందజేశారు.

బీఆర్ఎస్‌తో పొత్తుకు అంగీకారం..

పాలకుర్తి: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో పొత్తుకు బీఎస్పీ నేత ప్రవీణ్ కుమార్ అంగీకరించారని పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు పడమటింటి భాస్కర్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఒక వైపు ఆధిపత్య వర్గాలు బీఎస్పీని లేకుండా చేస్తున్నాయని అన్నారు. బహుజనులు అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రవీణ్‌కుమార్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఆకునూరి మురళి ప్రజల పక్షమే అయితే ఈ రోజు ప్రభుత్వంలో భాగం కాకుండా ప్రజల తరుపున ప్రతిపక్ష పాత్ర పోషించాలన్నారు. రాబోయే కాలంలో బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి ఉంటామని భాస్కర్ అన్నారు.

‘మూడోసారీ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వమే’



కొడకండ్ల: ముచ్చటగా మూడోసారి కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం ఏర్పాటవడం ఖాయమని నియోజకవర్గ బీజేపీ నాయకుడు లేగ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో మన మోదీ గ్యారంటీ వ్యాన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కోటేశ్వర్, మోడపల్లి సోమన్న, ఉపేందర్, శ్రీని వాస్, రమేష్, ఉమేష్, రామకృష్ణ, ఉపేందర్ పాల్గొన్నారు.

ఆందోళన చెందొద్దు

చిల్పూరు: ఆరు గ్యాంటీల్లో భాగంగా పేదలకు గృహజ్యోతి బిల్లు జీరో రాకుంటే ఆందోళన చెందొద్దని తెల్ల రేషన్‌కార్డు ఉంటే తిరిగి జీరో బిల్లు వచ్చేలా కృషిచేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పుట్ట కిరణ్‌రెడ్డి అన్నారు. మండలంలోని కృష్ణాజీగూడెంలో ఆదివారం గృహజ్యోతి జీరో బిల్లును వినియోగదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ డీఈ హస్సేన్‌నాయక్, ఏడీఈ సత్యనారాయణ, ఏఈ రమేష్, లైన్‌మెన్ ఐలయ్య, జూనియర్ లైన్‌మన్ సాంబరాజులు పాల్గొన్నారు.

నేడు ఎండిన వరిపంటల పరిశీలన

దేవరుప్పుల: మండలంలోని పలు గ్రామాల్లో సాగు నీరు లేక ఎండిన వరిపంటలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నేడు(సోమవారం) పర్యటించి పరిశీలించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తీగల దయాకర్, చింత రవి ఆదివారం తెలిపారు.

హర్షం

దేవరుప్పుల: కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం పీఆర్సీ ప్రకటిచండంపై ఆదివారం ఆర్టీసీ పలు కార్మిక సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు నాయకులు గోలి సుధీర్‌రెడ్డి, కాముని నరేందర్, ఉప్పలయ్య తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

క్లుప్తంగా

ఎల్‌ఓసీ అందజేత



నర్మెట: మండలంలోని అమ్మాపురానికి చెందిన మాచర్ల రాజు ప్రమాదానికి గురై హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి విషయాన్ని జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కొమ్మూరి రూ.2.50 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధితుడి కుటుంబ సభ్యులకు పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గాదె మోహన్‌రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ కుంటి జగన్‌మోహన్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు చెవుల పరశురాములు, పీఏసీఎస్ డైరెక్టర్ కూకట్ల చంద్రమౌళి, నాయకులు పండ్ల బాలనర్సు, సుధాకర్ రెడ్డి, బాలకృష్ణ, రాజు, అశోక్, కుమార్ పాల్గొన్నారు.

ఎన్నిక


భద్రయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్‌గా గ్రామానికి చెందిన పండుగ భద్రయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర ఆదేశాల మేరకు పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎడమ కట్టమల్లు ఆధ్వర్యంలో సీతారామచంద్రస్వామి దేవస్థాన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా పండుగ భద్రయ్య, వైస్ చైర్మన్‌గా ఎడమ కుమార్, డైరెక్టర్లుగా నలిమెల ఏలియా, బూర్గు శ్రీను, దూదిపాల యాదవరెడ్డి, అక్కినపెల్లి రామనర్సు, లాలు అనూష, గూడ నరేందర్, బానోత్ అనీల్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కమిటీ భద్రయ్య మాట్లాడుతూ సీతారామచంద్ర దేవస్థాన చైర్మన్‌గా ఎన్నిక కావడం సంతోషంగా ఉందని, నియమించిన సింగపురం ఇందిరకు, సహకరించిన పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి, సమ్మక్క–సారలమ్మ కమిటీ చైర్మన్ కోరుకొప్పుల మహేందర్, నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా అరుణ




రఘునాథపల్లి: మండలంలోని కోమల్లలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర ఆదేశాల మేరకు ఆదివారం పార్టీ కార్యకర్తలు సమావేశమై ఎంపీపీ ఎంపీపీ మేకల వరలక్ష్మి సమక్షంలో నూతన గ్రామ మహిళా అధ్యక్షురాలిగా అంబటి అరుణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ నూతన అధ్యక్షురాలు అరుణను పార్టీ నాయకులతో కలిసి శాలువాతో సత్కరించారు. కుమారస్వామి, నర్సింహారెడ్డి, పరుశరాములు, మల్లికార్జున్, సంపత్‌రెడ్డి, ఆటోబాబు, వెంకటస్వామి, గట్టుమలు పాల్గొన్నారు.

సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలి




చిల్పూరు: సహకార చట్టంతో సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలని సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్లు రాజయ్య, సంధ్యారాణి సూచించారు. మండలంలోని కృష్ణాజీగూడెంలోని యాదవ సంఘం కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం మల్లికార్జున స్వామి గొర్రెల పెంపకందారుల సహకార సంఘం సర్వసభ్య సమావేశం సొసైటీ అధ్యక్షుడు ఉడుత రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం బలోపేతం కోసం 101 మంది కొత్త సభ్యులను చేర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధి కారి మూడిక అనేష్, సొసైటీ ఉపాధ్యక్షుడు కరకంటి రాజు, డైరెక్టర్లు సాదం పరమేష్, పల్లగుట్ట రాజు, మూడికె రజిత, సాదం యాదవ్వ పాల్గొన్నారు.

పుచ్చకాయల పంపిణీ



పాలకుర్తి టౌన్: పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు మహాత్మా గాంధీ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షుడు గంట రవీందర్ ఆధ్వర్యంలో రైతు కుమారస్వామి పుచ్చకాయలను ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ మాచర్ల భిక్షపతి, ఎంఈఓ పోతుగంటి నర్సయ్య, తిర్మల్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత




జఫర్‌గఢ్: హిమ్మత్‌నగర్ గ్రామానికి వెళ్లే రహదారిలో రైతు వేదిక సమీపంలో ఆదివారం లభించిన సెల్‌ఫోన్‌ను నెహ్రూ యువకేంద్రం కోఆర్డినేటర్ నవీన్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి తన నిజాయితీని చాటుకున్నారు. కాగా, నవీన్ నిజాయితీకి ఏఎస్సై వెంకటనారాయణతో పాటు పోలీస్‌సిబ్బంది అభినందించారు.

సమస్యగా రోడ్డు నిర్మాణం


నిలిచిపోయిన రోడ్డు నిర్మాణం

చిల్పూరు: మండలంలోని కృష్ణాజీగూడెం గ్రామంలోని 3వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణం వార్డు ప్రజలకు సమస్యగా మారింది. ఫిబ్రవరి 19వ తేదీన సీసీ రోడ్డు నిర్మించేందుకు రోడ్డును తవ్వారు. అప్పటి నుంచి రోడ్డు వెడల్పు చేసిన తర్వాత అని కొందరు, డ్రెయినేజీలు లేకుండా సీసీ రోడ్డు వేయొద్దని మరికొందరు వాగ్వాదానికి దిగడంతో పనులు చేపట్టిన కాంట్రాక్టరు అందరు ఏకగ్రీవంగా చెబితేనే రోడ్డు నిర్మిస్తామని వెళ్లి పోయారు. డ్రెయినేజీలు లేక ప్రసుత్తం ఇళ్లలో నుంచి వచ్చే మురుగు నీరు రోడ్డుపైకి చేరుతోంది. దాంతో దుర్వాసనతో పాటు నడిచేందుకు వీలులేకుండా పోయిందని వార్డు ప్రజలు వాపోతున్నారు.

అడ్డుకోవడం సరైంది కాదు..



తాను ఉప సర్పంచ్‌గా ఉన్న సమయంలో రోడ్డు వెడల్పుకు తీర్మానం చేయగా వార్డు ప్రజలు ఒప్పుకున్నారు. ఇప్పుడు అడ్డుకోవడం సరైంది కాదు.

-సాదం రవి, స్థానికుడు

డ్రెయినేజీలు వద్దు..



రోడ్డు వెడల్పు చేయకుంటే డ్రెయినేజీలు వద్దు. డ్రెయినేజీలు ఉంటే రోడ్డు చిన్నగా అవుతుంది. ఒక్కరి వల్లే ఇలా జరుగుతోంది. జనాభా, వాహనాల సంఖ్య పెరిగితే ఎలా ఉంటుందో ఆలోచించాలి.

\- కేశోజు విజయలక్ష్మి, స్థానికురాలు

ఇంకుడు గుంతలు తీసుకోండి..



రోడ్డు వెడల్పు, డ్రెయినేజీలు వద్దంటున్న వార్డు ప్రజలు ఇంటింటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి. అప్పుడే డ్రెయినేజీలు లేకుండా సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తాం.

\- సాదం నర్సింహులు, ఎంపీటీసీ